పథకాల అమలులో పారదర్శకత పాటించాలి

● దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్

దేవరకొండ: సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

దేవరకొండ, జనవరి 9 : ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలులో అధికారులు పారదర్శకత పాటించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ సూచించారు. దేవరకొండ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, గిరిజన శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టే పనులను ఆలస్యం చేయకుండా వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు. సమావేశంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జాల నర్సింహరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

దామరచర్ల: కల్లేపల్లిలో లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భాస్కర్‌రావు

మిర్యాలగూడ /వేములపల్లి, జనవరి 9: మిర్యాలగూడ హౌసింగ్‌బోర్డుకు చెందిన లావూరి బిచ్చనాయక్, వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామానికి చెందిన పుట్ట జానయ్య(45) అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు బిచ్చనాయక్, జానయ్య మృతదేహాలను సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లావూరి మేఘ్యానాయక్ ఉన్నారు.

దామరచర్ల: మండలంలో పలు కారణాల వల్ల ఇటీవల చనిపోయిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం పరామర్శించారు. కల్లేపల్లి సర్పంచ్ జనార్దన్ తల్లి అనారోగ్యంతో చనిపోవడంతో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే మాజీ సర్పంచ్ ధీరావత్ వెంకటేశ్వర్లు మేనల్లుడు లెనిన్ అనారోగ్యంతో రెండ్రోజుల క్రితం చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కే వీరకోటిరెడ్డి, పడిగెపాటి కోటిరెడ్డి, ఎంపీటీసీ ధీరావత్ పాచ్యూనాయక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన మేడ ప్రతాప్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి ఫ్లెక్సీకి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జొన్నలగడ్డ రంగారెడ్డి, పశ్య శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, సునీల్‌రెడ్డి, గిరి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి, జనవరి 9: మండలంలోని జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన భీమనబోయిన లచ్చయ్య, మల్లేపల్లి వారిగూడేనికి చెందిన జూకూరి వెంకన్న ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేరో రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం పంపించగా తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి మంగళవారం ఆయా కుటుంబాలకు అందజేశారు. ఆయన వెంట నాయకులు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, పాశం సంపత్‌రెడ్డి, జూకురి రమేశ్, వనపర్తి అంజయ్య ఉన్నారు.

గుండ్రాంపల్లి పాఠశాలలో స్టడీ మెటీరియల్స్‌తో విద్యార్థులు

స్టడీ మెటీరియల్ పంపిణీ

చిట్యాల, జనవరి 9 : కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చిట్యాల, గుండ్రాంపల్లి, వట్టిమర్తి, వనిపాకల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఎస్ఎస్‌సీ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ పంపించిన స్టడీ మెటీరియల్స్‌ను దాదాపు 200 మంది విద్యార్థులకు సభ్యులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంతంగి కరుణాకర్, ఎలకపల్లి మహేశ్, సమ్మిడి నవీన్‌రెడ్డి, పీఆర్టీయూటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం భిక్షపతి, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీ కుందోజు మాధవి, తండ్రి: తుంకోజు అనంతాచారి (లేటు), వ: 40, నివాసం: ఇంటి నెం.4-89/7/2/B, భవాని నగర్, కోదాడ టౌన్ & మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణ. ప్రస్తుత నివాసం: నల్లగొండ టౌన్ & జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారి సూచనల మేరకు సమస్త ప్రజానీకముకు తెలియజేయునది ఏమనగా,

నా యొక్క క్లయింటు తండ్రికి కోదాడ టౌన్ మరియు మండలం & సూర్యాపేట జిల్లా, కోదాడ మున్సిపల్ పరిధిలో సర్వే నెం.1045లో విస్తీర్ణము,ద.గ.232లు గల భాతీ స్థలం ఆయన పేరుతో కోదాడ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నందు రిజిస్ట్రి కాబడిన విక్రయ దస్తావేజు నెం.729/1991 ద్వారా ఆయనకు సక్రమించియున్నది. నా యొక్క క్లయింటు తన పనుల నిమిత్తం తేది:08-01-2024న సుమారు ఉదయం 11 గంటల సమయంలో నల్లగొండకు వెళ్లినారు. అక్కడ నాగార్జున కాలనీ ఏరియాలో ఆటోలో ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించిన (ఒరిజినల్) విక్రయ దస్తావేజు నెం.729/1991 పోగొట్టుకొనియున్నారు. అట్టి దస్తావేజును నా యొక్క క్లయింట్ అయిన శ్రీ కుందోజు మాధవి గారు ఏదేని బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకుగాని, వ్యక్తులకు గాని, ఏ విధమైన తాకట్టు గాని, కుదవ పెట్టుట గాని చేసియుండలేదు.

ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సక్రమించియున్న పక్షంలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధార ప్రతులతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దారిమాల వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింటును ఏ విధంగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

సం/- షేక్ కరీముల్లా, అడ్వకేట్
సాయి అప్పార్ట్‌మెంట్ ఎదురుగా, భవానినగర్,
కోదాడ టౌన్, సూర్యాపేట జిల్లా.
సెల్:9705178603

సీపీఐ జనరల్ బాడీ సమావేశం

మునుగోడు, జనవరి 9 : సీపీఐ మునుగోడు నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి, మండల కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు, పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | భోంగిర : 9182777100 | రామన్నపేట : 9182777638

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : కల్యాణి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు, జనవరి 9 : ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ మంగళవారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రజాపాలన తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ప్రతి నెలా మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులు వెంటనే లబ్ధిదారులకు అంద జేయాలని అధికారులను ఆదేశించారు. తన కోసం చెక్కులు నిలుపవద్దని, అధికారులు లబ్ధిదారులకు గ్రామాలకు వెళ్లి పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ నరేందర్, డీటీ నరేశ్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

మునుగోడు నియోజకవర్గ ఇరిగేషన్ అధికారులు, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, భూనిర్వాసితులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. చర్లగూడెం, కిష్టిరాంపల్లి ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పురోగతి గురించి అధికారులతో చర్చించారు. ఆయా ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇప్పటివరకు ఎంత ప్యాకేజీ విషయాలను చర్చించారు. ఇక్కడ భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు మల్లన్న సాగర్ రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన వారికి రూ.9,00,000 వరకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులైన బునాది కాల్వ,శేషులేటివాగు,వెల్మకన్నె ఫీడర్ ఛానల్‌లకు సంబంధించిన పనులపై యాక్షన్‌ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఎస్ఈతో పాటు డీఈలు, ఈఈలు,ఏఈలు పాల్గొన్నారు.

పెద్దవూర ఎంపీడీఓగా లక్ష్మి బాధ్యతల స్వీకరణ

పెద్దవూర జనవరి 9 : పెద్దవూర ఎంపీడీఓ గోళ్ల లక్ష్మి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేసిన రమేశ్ దీన్‌దయాళ్ నకిరేకల్‌కు వెళ్లడంతో ఈ స్థానం ఖాళీగా ఉంది. అనుముల మండలంలో పని చేస్తున్న ఎంపీడీఓ గోళ్ల లక్ష్మి డిప్యూటేషన్ పై ఇక్కడికి వచ్చారు.

ఎంజీయూ అధ్యాపకులు శంకరాచారికి ఓయూ డాక్టరేట్

రామగిరి, జనవరి 9: నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలోని వర్సిటీ సైన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ కళాశాలలోని డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న జె.శంకరాచారికి ఓయూ డాక్టరేట్(పీహెచ్‌డీ) ప్రదానం చేసింది. శంకరాచారి ఓయూ కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ ఆనందరావు పర్యవేక్షణలో 'డిజైన్ అండ్ సింథసీస్ ఆఫ్ ఫ్యూజ్డ్ హెటరోసైక్లిక్ కాంపౌండ్స్ కంటేనింగ్ నైట్రోజన్ అండ్ సల్ఫర్ ఆటమ్స్ అండ్ దేర్ ఇన్ సిలికో స్టడీస్' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. శంకరాచారిని ఎంజీయూలో వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి అభినందించారు.

ప్రజాపాలన డాటా ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలి: ఆర్డీఓ

మునుగోడు,జనవరి 9 : ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన డాటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలని చండూరు ఆర్డీఓ దామోదర్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని తాసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో జరుగుతున్న ప్రజాపాలన ఆన్‌లైన్‌లో డాటా ఎంట్రీని మంగళవారం ఆయన పరిశీలించారు. మండలంలో మొత్తం15,362 దరఖాస్తుల రాగా ఇప్పటి వరకు 5,100 పూర్తి చేసినట్లు తెలిపారు. ఆయన వెంట తాసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌గౌడ్, డీటీ నరేశ్ ఉన్నారు.

కోటమైసమ్మ హుండీ లెక్కింపు

నిడమనూరు, జనవరి 9 : మండలంలోని కోటమైసమ్మ ఆలయానికి హుండీల లెక్కింపు ద్వారా రూ. 9.81 లక్షల ఆదాయం సమకూరినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ మహేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం హుండీల్లో లెక్కింపు ప్రక్రియను చేపట్టగా ఆగస్టు 27 నుంచి జనవరి 8 వరకు 4 నెలల 12 రోజులకు ఈ ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓ సరికొండ నవీన్ కుమార్, మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి వినతి

చిట్యాల, జనవరి 9: మండలంలోని వెల్మినేడు పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పీఏసీఎస్‌కు చెందిన డైరెక్టర్లు డీసీఓ కిరణ్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. చైర్మన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నందున అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని మెజార్టీ సభ్యులం నిర్ణయించినందున అవిశ్వాస తీర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ 7 డైరెక్టర్ల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బొంతల అంజిరెడ్డి, పిశాటి భీష్మారెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, ఏదుళ్ల అజిత్‌రెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, శ్రీరాములు, కవిత ఉన్నారు.

మాదక ద్రవ్య వ్యసన నియంత్రణపై విద్యార్థులకు పోటీలు

నీలగిరి/ మిర్యాలగూడ, జనవరి 9 : 'మాదక ద్రవ్య వ్యసనం- దాన్ని నియంత్రించడం ఎలా' అనే అంశంపై జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో నల్లగొండ పోలీసు ఆడిటోరియంలో జిల్లా స్థాయి వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ చందన దీప్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైమరీ స్కూల్‌కు అప్పర్ ప్రైమరీ, హైస్కూల్ హయ్యర్ సెకండరీ స్కూల్, డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, పీజీ విద్యార్థులు వేర్వేరుగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. 9949451072, 8712670221 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

నర్సింహయ్యకు ఘన నివాళి

నిడమనూరు: వేంపాడు స్టేజీ వద్ద నోముల విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నిడమనూరు, జనవరి 9 : దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య జయంతి మంగళవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని వేంపాడు స్టేజీ వద్ద గల నోముల నర్సింహయ్య, దివంగత మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రాంమూర్తి యాదవ్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు సాదం సంపత్ కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటి సత్యపాల్, కూరాకుల వెంకటేశ్వర్లు, బహునూతల నరేందర్, జఠావత్ రవినాయక్, మార్కెట్ వైస్ చైర్మన్లు మెరుగు రామలింగయ్య, ఆడెపు రామలింగం, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, పాల్గొన్నారు

పెద్దవూర / హాలియా/ తిరుమలగిరి (సాగర్): హాలియా, పెద్దవూరు, తిరుమలగిరి(సాగర్) మండలకేంద్రాల్లో నోముల నర్సింహయ్య చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూల మాల వేసి నివాళులర్పించారు. పెద్దవూరులో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవినాయక్ నాయకులు సైదులు యాదవ్, ముని పాల్గొన్నారు. హాలియాలో మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ ఆడేపు రామలింగయ్య, మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండల్ తిరుమలగిరి(సాగర్): కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, చవ్వా నాసర్ రెడ్డి, నాయకులు జటావత్ రమేశ్‌నాయక్, పగడాల పెద్దిరాజు పాల్గొన్నారు.

రికార్డుల సక్రమంగా నిర్వహించాలి : ఏడీఏ నాగమణి

యాప్‌లో నమోదు చేస్తున్న ఏడీఏ

మిర్యాలగూడ, జనవరి 9: ఫర్టిలైజర్ దుకాణాల యాజమాన్యం రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని ఏడీఏ పోరెడ్డి నాగమణి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ యాప్‌లో భాగంగా రికార్డులను పరిశీలించి నివేదికను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నట్లు తెలిపారు. రికార్డులను సక్రమంగా నమోదు చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 3 : నల్లగొండ పట్టణంలో రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఏడీఈ శంకరయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బస్టాండ్, డాక్టర్స్‌కాలనీ, అన్సారీ కాలనీల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు ఉచిత కంటి వైద్య శిబిరం

దేవరకొండ, జనవరి 9 : స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ, అంకం చంద్రమౌళి అన్నారు. హైదరాబాద్‌లోని శ్రీమహాలక్ష్మి కంటి వైద్యశాల, వనస్థలిపురం హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కంటి వైద్య శిబిరానికి వచ్చే వారు హెల్త్ కార్డు, రిపోర్ట్‌లు వెంట తీసుకొని రాగలరని వారు కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం

మునుగోడు, జనవరి 9 : బీఆర్ఎస్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశ్ల మండల కేంద్రంలోని సత్యం ఫంక్షన్ హాల్‌లో బుధవారం మధ్యాహ్నం11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నందున ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి

మాల్, జనవరి 9: రైతులు పంటమార్పిడి చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ఏఈఓ మౌనిక సూచించారు.చింతపల్లి మండలం తీడేడులో మంగళవారం నిర్వహించిన పంట మార్పిడి రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పదేపదే ఒకే పంట వెయ్యడంతో భూమిలో సారం తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

గన్నెర్లపల్లి చెంచు కాలనీలో సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ శ్రీలేఖ

చందంపేట, జనవరి 9 : మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న చెంచు గిరిజన మహిళలు స్త్రీ నిధి ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ శ్రీలేఖ అన్నారు. మండలంలోని గన్నెర్లపల్లి చెంచుకాలనీలో గిరిజన మహిళలతో వెలుగు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. స్త్రీ నిధి ద్వారా అటవీ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు రుణాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ రుణాల ద్వారా తేనే, అటవీ సంబంధమైన ఉత్పత్తులు, గొర్రెలు, బర్రెలను పెంపకానికి వినియోగించు కోవాలన్నారు. ఒక యూనిట్ కింద రూ.30 నుంచి రూ.50వేల వరకు అందిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే చెంచు గూడేల్లో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఏపీడీ బెనర్జీ, ఏపీఎం జయప్రకాశ్, మతీన్, మంజూల, పున్నయ్యపాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను సన్మానిస్తున్న ఆటో డ్రైవర్లు

దేవరకొండ, జనవరి 9 : ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. కొండమల్లేపల్లి ఆటో డ్రైవర్లు మంగళవారం ఆయనను నివాసంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు రూ.15 వేల జీవన భృతి ఇవ్వాలని ఆయన కోరారు. అంతకు ముందు ఆయనను శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేస్తాం

● మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్

మున్సిపల్ చైర్మన్‌కు అక్షింతలను అందచేస్తున్న బీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఉమాకర్‌రెడ్డి

మిర్యాలగూడ, జనవరి 9: ప్రతి ఇంటికి అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేస్తామని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. మంగళవారం అయోధ్య శ్రీబాలరాముని అక్షింతలను విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మన్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ దంపతులకు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, నాయకులు మదన్‌మోహన్, చెరుపల్లి కరుణాకర్, భిక్షపతి, గంజి సుధాకర్ పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని పసునూరు సీతారామాంజనేయ ఆలయం కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాముడి అక్షింతలను పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ పోగుల దివ్య రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అబ్బాస్, బీజేపీ జిల్లా నాయకులు పోగుల వెంకట్ రెడ్డి, వీరమల్ల సందీప్, కర్నాటి శ్రీహరి, పాసుగంటి మహేశ్ గౌడ్ పాల్గొన్నారు.

నీతారామచంద్రస్వామి ఆలయంలో దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

చందుపట్లలో దీపోత్సవం

నకిరేకల్, జనవరి 10 : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని చందుపట్ల సీతారామచంద్ర ఆలయంలో మంగళవారం దీపోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటలకు పెద్ద